## మహిళలలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

శనివారం 18 జనవరి 2025




# టూరిస్ట్ స్పాట్‌గా వెలుగుమట్ల

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు
- పార్క్ వద్ద ప్లాస్టిక్ ని బ్యాన్ చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించిన మంత్రి తుమ్మల

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు గ్రౌండింగ్ అవ్వాలి



# నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు



- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు
- దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

# బ్యాంక్ సిబ్బంది అంతర్గత, ఏటీఎంల భద్రతపై అప్రమత్తంగా వుండాలి



**హుస్నాబాద్ :** బ్యాంక్ మేనేజర్లు తో అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత సీసీ కెమెరాల పనితీరు పై హుస్నాబాద్ ఏసీపి వాసాల సతీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి బ్యాంకు మరియు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనబడినప్పుడు వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అయన సూచించారు. బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు లలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. బ్యాంకులలో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పగలు రాత్రి విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తనిఖీలు చేస్తారని చెప్పారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడ తాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్సైల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో బ్యాంకులపై జరుగుతున్న సంఘటనపై బ్యాంకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి సైబర్ పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుంది డబ్బులు ఏవిధంగా ఫ్రిజ్ అవుతున్నాయి ఏ బ్యాంకు నుండి ఏ బ్యాంకు ట్రాన్సాక్షన్ అవుతున్నాయో ఎలా అమౌంట్ ఫ్రీజ్ అవుతుందో తదితర విషయాల గురించి బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేయుచున్నారని వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటన్ వచ్చే విధంగా కోఆర్డినేషన్తో విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ ఓల్డ్ అయిన, ఫ్రిజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో వివిధ బ్యాంకుల మేనేజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కోవడంలో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలి

**కరీంనగర్ :** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వాలంటీర్లుగా ఆపదమిత్ర సేవ అందించేందుకు ముందుకు వచ్చిన వారికి 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఫైర్,



పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రకు కలెక్టర్ హెల్మెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎఫ్.ఓ రాజ్ కుమార్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు

## మట్టా చెన్నారావు.



సత్తుపల్లి జనవరి17 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు ఆధ్వర్యంలో సర్వే ప్రక్రియను అర్హులైన వారికి ఇంటింటికి తిరిగి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన వలన నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, నిరుపేద అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిదీ నెరవేర్చుకుంటూ, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజలతో ఉంటూ, ప్రజలు అభివృద్దే లక్ష్యంగా, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, దగ్గరుండి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు ఇలాంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యాకూబ్,మరిడి రామారావు,గోల్లమూడి మధు,ప్రసాద్,గొల్లమూడి కృష్ణయ్య,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణప్రసాద్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో కొనసాగుతున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన వర్చసా ఫౌండేషన్ టీమ్ లీడర్స్ కృష్ణ ఏదుల, శ్రీనివాస్ సుబ్బారావు, అవిజిత్ శర్మ, అరుణ తో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ భవనం నిర్మాణానికి శుక్రవారం స్కూల్ ఆవరణలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హజరై శంకుస్థాపనలో పాల్గొన్నారు. ప్రైమరీ విద్యార్థుల తరగతుల భవనం శిధిలావస్థలో వుండటంతో సామజిక సేవలో భాగంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టా శర్మ చోరవతో %ఎఱతీబఖ% ఫౌండేషన్ సౌజన్యంతో ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు Virtusa ఫౌండేషన్ తెలిపింది. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్స్ లు అందజేశారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, సురేష్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి





-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు

-పార్క్ వద్ద ప్లాస్టిక్ ని బ్యాన్ చేయాలి

-వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ,లి 1977 లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు. గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు.పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు జనవరి 25లోగా దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవిబాబు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో, సత్తుపల్లి, మధిర, తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు ఒక వేయి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జనవరి 25లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**-30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు**
**-దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**
**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మన పి.హెచ్.సి. లు, ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు. విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు. జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు. భక్త రామదాసు, నాగార్జున సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు గ్రౌండింగ్ అవ్వాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కుటుంబానికంతటికి ఆహ్లాదం కల్గించాలి**
**-పర్యావరణ హిత పార్క్ గా రూపకల్పన**
**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పై అధికారులతో కలిసి సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ఫిబ్రవరి నెలాఖరుకు గ్రౌండింగ్ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైరా హైవే రోడ్ నుండి వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత భూ యజమానులతో సంధి చర్చలు జరిపి భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణంతో భూ ధరలు పెరిగి, యజమానులు లాభపడతారన్నారు. అర్బన్ పార్క్ వెనుక భాగం ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సరిహద్దు వివాదాల వద్ద జాయింట్ సర్వే చేపట్టే, సమస్యలు పరిష్కరించాలన్నారు. హైవే రోడ్ పై అర్బన్ పార్క్ వెళ్లే చోట మంచి ఆకర్షణీయమైన ఆర్చ్ ఏర్పాటుచేసి, బస్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ పార్క్ కు మినీ బస్ లు నడిపేలా కార్యాచరణ చేయాలన్నారు. అర్బన్ పార్క్ వద్ద పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి తినుబండారాలకు అనుమతి ఇవ్వవద్దని, పార్క్ లోపలి క్యాంటీన్ పదార్థాలను మాత్రమే అనుమతించాలని అన్నారు. క్యాంటీన్ ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, బయో వస్తువులు మాత్రమే వాడేలా చూడాలన్నారు. వాటర్ పాయింట్స్, డస్ట్ బిన్ లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. నామ సూచికలు ఆకర్షణీయంగా ప్రదర్శించాలన్నారు. వాకింగ్ ట్రాక్ అధునికీకరించి, వాకింగ్ క్లబ్ లతో మాట్లాడి, వాకింగ్ ట్రాక్ సద్వినియోగం చేసుకునేలా, వాకర్స్ ప్రకృతితో మమేకమై మరింత ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. పిల్లలకు ప్లే జోన్, యువతకు అడ్వాంచర్ పార్క్, యోగా, వాకింగ్ ట్రాక్ ఇలా అన్ని వయసుల వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎస్డీవో మంజుల, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, డిఇ రాంప్రసాద్, ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా సంగెపు గోపి



కల్లూరు జనవరి 17 (ప్రజా జ్యోతి):



ఉమ్మడి ఖమ్మం జిల్లా డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో డాన్సర్స్ అసోసియేషన్ యూనియన్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో కల్లూరు మండల డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సంగెపు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల ఆర్కే, ట్రెజరరీగా మాతిపోగు రమేష్, ప్రచార కార్యదర్శిగా మేడి నాగబాబు,కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి చందు,సాయి,అభయ్ రాజేష్. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ జిల్లా బాధ్యులకు,రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో డాన్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి విజేత,డాన్సర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు శ్యాం మాస్టర్,రాయల నాగరాజు మాస్టర్, దాసరి చంటి మాస్టర్,భవాని శంకర్ మాస్టర్,వినయ్ మాస్టర్,బస్ మాస్టర్,గణేష్ మాస్టర్,ఈసీ ఆర్గనైజేర్ ఫైళ్ల సాయి శ్రీనివాస్ తరితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మున్నూరుకాపు ఆడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణలి దేవరాయలు జయంతి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా మున్నూరుకాపు ఆడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో పాతలి కలెక్టర్ ఆఫీస్ ముందు శ్రీకృష్ణ దేవరాయలు గారి జయంతి మహోత్సవాన్ని పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు ఆర్ జె సి కృష్ణ, మాట్లాడుతూ పాత కలెక్టర్ ఆఫీసు దగ్గర ట్రాఫిక్ ఇబ్బందిగా ఉండటం వలన ప్రజలకి అందుబాటులో లేదని అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం కూడా చిన్నదా ఉందని అందువలన ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఖమ్మంలోని లకారం ట్యాంకు బండపై పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు లిచేసినారు. ఈ పెద్ద విగ్రహంపై మున్నూరు కాపు సంఘం మిగతా నాయకులు అందరితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారితో మాట్లాడుతానని ఈ సందర్భంగా వారు తెలియజేసినారులి . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు కొత్త సీతారాములు ,నాసరయ్య, రాపర్తి రాజా,మాటేటి రవి , నరాల నరేష్, మోహన్ నాయుడు,జీ.వీ.వీ.ఎల్, తదితరులు పాల్గొన్నారు.

# గుంజ చిన్న వెంకన్న (గాంధీ) మరియు ఎస్.కె నజీర్, మృతి బాధాకరం

-ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక 46,48వ డివిజన్ల నివాసితులు గుంజ చిన్న వెంకన్న ( గాంధీ) మరియు ఎస్ కే నజీర్ మృతితో ఆ కుటుంబ సభ్యుల రోదనలు! డివిజన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అందరితో కలియుగ తిరుగుతూ మృతి చెందటం బాధాకరమని ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మీ కష్టంలో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ విషాదకర కార్యక్రమంలో గుంజా వెంకటేష్, గుంజ కోటయ్య లింగమ్మ, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, మైనారిటీ నాయకులు బాబా ఎండి హైమద్, ఎస్ కే సాదిక్,ఏం ఏ ఖదీర్, ఎండి అన్వర్, ఎండి జాఫర్ నవీన్ గుత్తి తదితరులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నేడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని జయప్రదం చేయండి

-జై తెలుగుదేశం జోహార్ ఎన్టీఆర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నేడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది. తదనంతరము సుమారు రెండు మూడు వేల మందిరికి అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున ఉంటుందని ఈ సందర్భంగా కేతినేని హరీష్ తెలియజేసినారు. కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నందమూరి అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఈ సమావేశంలోకూచిపూడి జై మల్లంపాటి రాము కాంపటి విజయ్ చింతనిప్పు నాగేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చేయండి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు .

# తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

- మాజీ ఎంపీ నామ

-ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ సీఎం తెలుగు ప్రజల ఆరాధ్య నటులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కళ రంగం, ప్రజలకు, రాజకీయ రంగానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఒక ప్రకటన విడుదల చేసారు. తెలుగు చలనచిత్ర రంగానికి, ప్రజా జీవితానికి, రాజకీయ రంగానికి చేసిన కృషితో పాటు విశ్వమంతటా తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచిన ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. ఈ విషయమై 17వ లోక్ సభ లో తాను పార్లమెంట్ లో ప్రస్తావించడం జరిగిందని ఎన్టీఆర్ కు భారత రత్న ఇస్తే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిని గౌరవించినట్లు అవుతుందని నామ తెలిపారు. తనకు ఎన్టీఆర్ అంటే అమితమైన అభిమానం గౌరవం ఉందని నాడు ఎంపీ గా ఎన్నిక కాక ముందు నుండే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ఎన్టీఆర్ & నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యునిగా, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటులో తాను పాలుపంచుకోవడంతో పాటు, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో మొదటి సారి 15వ లోక్ సభకు ఎన్నిక అయినప్పుడు నాడు పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేసిన పోరాటంలో సఫలీకృతం అయ్యాను అని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ హయంలో రూ. 2కే కిలో బియ్యం పథకం, జనతా వస్త్రాల పంపిణీ, అన్న క్యాంటీన్లు, 5 లక్షల ఇండ్ల నిర్మాణం పథకం, పటేల్ పట్వారీ విధానం రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలు పేదల అభిమానాన్నిచూరగొనడంతో పాటు వారికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసానిచ్చారని పేర్కొన్నారు.

# నిర్విఘ్నంగా శ్రీ రామ నామ భజన.

-మహా అన్నప్రసాద వితరణ.

-భజన బృందానికి ఘన సన్మానం.

కారేపల్లి,జనవరి 17,ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం కోదండ రామాలయంలో అఖండ సప్తాహం ఘనంగా జరిగాయి.గత ఏడు రోజులపాటు 24 గంటలు నిర్విఘ్నంగా హరే రామ హరే రామ రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ రామనామ భజన భక్త బృందంచే నిర్విఘ్నంగా జరిగింది. కార్యక్రమంలో భక్తులు సంఖ్యలో పాల్గొని,స్వామి వారి ఆశీస్సులు పొందారు.శుక్రవారం ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.భజనలో పాల్గొన్న భక్త బృందానికి మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ శకుంతల దంపతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు.రామ నామం అనేది అమృత భాండాగారమని!బాండగారంలో



అమృతాన్ని మేము సేవించడమే కాకుండా పదిమందికి పంచాలనిది మా సంకల్పమని,ఈ కోదండ రామాలయం మున్ముందు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్.వి.కే.యం. పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, బల్లేపల్లి కు చెందిన విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్. యశ్వంత్ లు ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ తీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్ తో ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను, ప్రాజెక్టు గైడ్ టీచరు కే. రోషయ్య లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లో అభినందించారు. ఈనెల 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి లను జిల్లా కలెక్టర్, డీఈఓ సోమశేఖరశర్మ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయస్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

## కోనా శ్రీనివాసరావుకు టీవీఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం







మధిర ఆర్సి ప్రజా జ్యోతి

వాసవి క్లబ్ చైర్మన్ గా ఎన్నికైన కోన శ్రీనివాసరావును టీవీఎం వాకర్స్ క్లబ్ చైర్మన్ వేముల విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వాకర్స్ క్లబ్ సభ్యులు కోన శ్రీనివాసరావుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టివిఎం వాకర్స్ క్లబ్ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## రోగులకు సరిపడా మందులు ఇవ్వాలి




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఐ డి ఓ సి నందు ఫార్మాసిస్ట్ ల వర్క్ షాప్ జరిగింది.వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ హాజరై మాట్లాడుతూ మందుల నిలవలు, సరఫరా లు %వ% ఔషది పోర్టల్ లో అప్ డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లు జిల్లా లో అన్ని ఆసుపత్రిలలో సరిపడా మందులను నిలువ ఉంచి రోగులకు సరిపడా మాత్రలను అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకట రమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. పుల్లయ్య



పాలేరు జనవరి17 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని గట్టుసింగారం , పెరికసింగారం గ్రామాలలో రైతు భరోసా సర్వేను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతు భరోసా సర్వేలో వ్యవసాయం చేయడానికి యోగ్యం కాని భూములను వ్యవసాయ , రెవెన్యూ శాఖల ద్వారా సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్వే శనివారం వరకు కొనసాగుతుందని తెలియజేశారు. సర్వే అనంతరం సోమ మంగళవారాలలో గ్రామసభలు జరుగుతాయని తెలియజేశారు. అనంతరం గట్టుసింగారం గ్రామంలోని



వరి, మిర్చి మొదలగు పంటలను సందర్శించారు. వరిలో అక్కడక్కడ ఆకు చుట్టు పురుగును గమనించడం జరిగిందని దీని నివారణకు క్లోరోపైరిఫోస్ , ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ వంటి పురుగు మందులను పిచికారి చేయడం వల్ల పురుగు ఉధృతిని అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, తాసిల్దార్ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ రవితేజ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువకుడికి ప్రొస్తెటిక్ హ్యాండ్ (కృత్రిమ చేయి) ఏర్పాటు.



కారేపల్లి,జనవరి17,ప్రజా జ్యోతి :

సింగరేణి మండల పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన గోగ్గేల మహేందర్ అనే ఆదివాసీ యువకుడు గత ఏడాది కరెంట్ షాక్ తో విద్యుత్ ఘతానికి గురై తన ఎడమ చేయి పోగుట్టుకున్నాడు. అప్పటినుండి ఏ పని చేయలేక ఇంటివద్దనే ఉంటుండగా ఆ గ్రామ ఆదివాసీ నాయకుడు గుమ్మడి సందీప్ ఇట్టి విషయాన్నీ గతములో కారేపల్లి ఎస్ ఐ గా పనిచేసి ప్రస్తుతం టాస్క్ ఫోర్స్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకురావడముతో ఆయన చొరవ తో అతనికి,తన దైన0దిన కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు కృత్రిమ అదునాతణమైన ప్రొస్తేటిక్ హ్యాండ్ అవసరమని భావించి బ్యాటరీ తో పనిచేసే ఖర్చుతో కూడిన ఖరీదైన కృత్రిమ చేయిని రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఈనాలి ఫౌండేషన్ సహకారముతో గురువారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన క్యాంపు లో అతనికి అందించడం జరిగింది.కృత్రిమ చేతిలో అంతర్గతముగా అమర్చిన బ్యాటరీ సహాయముతో సాధారణ చెయ్యి ఉన్నవారిలాగా అన్ని పనులు చేసుకోవచ్చని , అవసరమున్నప్పుడు బ్యాటరీ ఛార్జింగ్ కూడా పెట్టుకోవచ్చని ఇందుకు సహకరించిన క్యాంపు కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పుష్పాల రామారావులను యువకుడు, గ్రామస్తులు శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలి..

–బీజేపీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు..

తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):



తల్లాడ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ తల్లాడ మండల నూతన అధ్యక్షులు చల్లా నాగులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీని వేయనున్నట్లు తెలిపారు. విశ్వకర్మలకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేసిందని, వాటిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను మంజూరు చేస్తుందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికి తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా పార్టీ నాయకత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం మార్కెట్ నూతన పాలక మండలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈనెల 15వ తారీఖున సాయంత్రం ఏడు గంటలకు ఖమ్మం పత్తి మార్కెట్లో జరిగినటువంటి అగ్ని ప్రమాదం సంఘటన జరిగినటువంటి ప్రదేశాన్ని సందర్శించి షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక ఫైర్ ఇంజన్ అవసరం ఉందని ఆదేశాలు జారీ చేయడం జరిగింది మంత్రి ఆదేశానుసారం 16వ తేదీన ఉదయం 10 గంటలకు అగ్నిమాపక శాఖ వారిని ఆదేశించగా రాత్రి 8 గంటలకు ఫైర్ ఇంజన్ ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగింది ఖమ్మం మార్కెట్ అభివృద్ధి కొరకు 155 కోట్లు మంజూరు చేసినందుకు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి ఖమ్మం మార్కెట్ నూతన పాలక మండలి చైర్మన్ యరగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ పాలక మండలి డైరెక్టర్లు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కౌలుకు తీసుకున్న పొలంలోనే తనువు చాలించాడు



పాలేరు జనవరి17 ప్రజా జ్యోతి

అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూసుమంచి మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లోక్యతండ గ్రామానికి చెందిన రైతు వడిత్య నవీన్ కుమార్ (33) వ్యవసాయం, మామిడి మొక్కల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు.వ్యవసాయం, మొక్కల వ్యాపార నిమిత్తం అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న క్రమంలో తరచుగా అప్పుల వాళ్ళు ఇంటికి రావడం,ఫోన్లు చేయడం జరుగుతూ ఉండేది. పది రోజుల క్రింద మొక్కల పని మీద వెళ్తున్నానని ఇంట్లో చెప్పి పది రోజులుగా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్లు చేసిన ఎత్తక పోవడంతో శు క్రవారం అతను కౌలు చేస్తున్న వ్యవసాయ పొలంలో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. పక్కనే గడ్డి మందు కనిపించడంతో అప్పుల బాధ తట్టుకోలేక వ్యవసాయం పంట, మొక్కలు పూర్తిగా నాశనం అవడం వలన మనస్థాపానికి గురై మృతి చెందాడని, తెచ్చిన అప్పులు తనకి తెలియపర్చలేదని మృతుడి భార్య వడిత్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా సుమేష్ యాదవ్

పాలేరు జనవరి 17 ప్రజా జ్యోతి

తెలంగాణా బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఏళ్ళబోయిన సుమేష్ యాదవ్ ను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భారత్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రాన్ని భారత్ సుమేష్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని భారత్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారం గా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సుమేష్ యాదవ్ ను అభినందించారు. అధ్యక్షుడు సుమేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన భారత్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సంభయ్య, ఖమ్మం జిల్లా బీసీ నాయకులు గడ్డం నరేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ప్రతిభా విద్యార్థినికి 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర మండలంలోని మహదేవపురానికి చెందిన నందిని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర కాలేజీ ఫీజు కట్టడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ తన మిత్రునికి తెలియపరచగా వారు స్పందించి ఇచ్చినటువంటి ఆర్థిక సహాయంను నందినికి ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా కుమారి నందిని, విద్యార్థిని యొక్క అమ్మగారు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోట జయరాజు ,చేడే శ్రీనివాస్, చేడే సునీతలు పాల్గొన్నారు.



## మహిళలలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

ఐకెపి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా డిఆర్డిఓ అధికారి.

కారేపల్లి,జనవరి 17, ప్రజా జ్యోతి

మహిళా సంఘాలకు మహిళా శక్తిలో భాగంగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి,ఆయా వ్యాపారాల్లో ఆదాయాన్ని పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూడాలని జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సన్యాసయ్య అన్నారు.శుక్రవారం సింగరేణి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితోపాటుగా ఐకెపి సిబ్బందితో కలిసి సమీక్షను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ, సెర్ప్ తో అనుసంధానం అయినా కాటిల్ షెడ్స్,పౌల్ట్రీ షెడ్స్ స్వయం సహాయక సంస్థ సభ్యులతో స్థాపించాలని ఆదేశించారు.మహిళా సంఘాలకు బ్యాంకు ల ద్వారా రుణాలు ఇప్పించి మహిళా శక్తిలో భాగంగా వ్యాపారాలు చేసి ఆదాయాన్ని పొందేల కృషి చేయాలనీ అన్నారు.ముఖ్యంగా మహిళ గ్రూప్లు అన్ని సక్రమంగా సమావేశాలు నిర్వహించి,పొదుపులు అప్పులు సకాలంలో చెల్లించే విధంగా చూడాలని తెలిపారు.అన్ని పొదుపు సంఘాలు గ్రేడింగ్ విధానంలో ఉండాలని అన్నారు. సామాజిక పెట్టుబడినిధి బకాయిలు వెంటనే చెల్లించాలని సీసీ, వివోఏలను ఆదేశించారు.త్వరితగతిన పనులు పూర్తిచయాలని 15 రోజుల్లో తిరిగి వచ్చేలోగా పనులన్నీ పూర్తి కావాలని,నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు.



## సర్వేను పరిశీలించిన జిల్లా,మండల అధికారులు.

కారేపల్లి,జనవరి 17,ప్రజా జ్యోతి:

సింగరేణి మండలంలో గురువారం ప్రారంభమైన రైతు భరోసా, రేషన్ కార్డుల పరిశీలన,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేలను జిల్లా,మండల అధికారులు శుక్రవారం గ్రామాలలో తిరిగి పరిశీలించారు.మాణిక్యారం,ఎర్రబోడు, చీమలపాడు,బాజుమల్లాయిగూడెం,పాటి మీద గుంపు, కారేపల్లి,పేరుపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేలను డి ఎల్ పి ఓ రాంబాబు,మండల ప్రత్యేక అధికారి గంగాధర్,మండల అధికారులతో కలిసి పరిశీలించారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఆహార భద్రత కార్డులను ఏ ఓ,ఏఈఓలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు. సర్వే జరుగుతున్న తీరు ను పరిశీలించి,సర్వే అధికారులకు ఈ సందర్భంగా డివిప్వీఓ పలు సలహాలు,సూచనలు చేశారు.అనంతరం డి ఎల్ పి ఓ రాంబాబు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఈ పథకాలు వర్తించేలా ప్రభుత్వం సర్వే కార్యక్రమాన్ని మొదలెట్టిందని,సర్వేను సక్రమంగా చేయాలని సూచించారు.అదేవిధంగా సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అడిగిన సందేహాలను డి ఎల్ పి ఓ నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్,ఎంపీడీవో, జి. సురేందర్,ఎంపీ ఓ, ఏం .రవీంద్ర ప్రసాద్,ఏవో బట్టు అశోక్,ఏఈఓ లు,ఆర్ఐలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో సమీక్ష: పోలీస్ కమిషనర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బ్యాంక్ భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమన్వయ సమీక్ష నిర్వహించారు.

కర్ణాటకలోని బీదర్ నగరం శివాజీ చౌక్ లోని బ్యాంక్ నుండి ఏటీఎం కేంద్రంలో పెట్టేందుకు నగదు పెట్టె తీసుకొని బ్యాంకు బయట వున్న ఏటీఎం వ్యాన్ వద్దకు తీసుకొస్తున్న సిబ్బందిపై కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు ఏటీఎం వ్యాన్ లో ఉన్నసొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయన ఘటన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. అన్ని బ్యాంకుల వద్ద రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్ ఉండేలా చర్యలు తీసుకొవాలని స్థానిక పోలీసులకు ఆదేశించిమని తెలిపారు. ప్రధానంగా బ్యాంకుల్లో ఏదైనా భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంక్ మేనేజర్ అభ్యర్థన మేరకు ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉండేలా చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశామని అన్నారు. బ్యాంకుకు ఏదైనా ముప్పు లేదా పోలీసుల నుండి ఏదైనా సహాయం కావాలని, సంబంధిత బ్రాంచ్ మేనేజర్ అభ్యర్థించినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా స్థానిక పోలీసులు సహాయం అందిస్తారని అన్నారు. ముఖ్యంగా భద్రతా ప్రయోజనం కోసం బ్యాంక్ పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు సూచించారు. బ్యాంకు సమీప ఇళ్లలో ఎవరు నివసిస్తున్నారో సెక్యూరిటీ చెక్ చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి టి.యు.సి.ఐ శరత్

సత్తుపల్లి జనవరి17 ప్రజా జ్యోతి.



ఈనెల ఆదివారం మహబూబాబాద్ జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టి.యు.సి.ఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ తో ఆయన సమావేశమై మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 129 మున్సిపాలిటీ ల ఆధ్వర్యంలో సుమారు 60వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని, వారి ద్వారా పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని,అలాంటి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ను అమలు చేయాలని అన్నారు. కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారికి మంచి వేతనం అందించాలని, సమాజంలో రోజురోజుకీ ఖర్చులు పెరుగుతున్నాయని,కొన్ని మున్సిపాలిటీలో బడ్జెట్ కూడా లేదని,సకాలంలో కూడా వేతనాలు ఇవ్వలేకపోతున్నారని వారు అన్నారు. కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సక్రమంగా చెల్లించడం లేదని, ఈఎస్ఐ జీతాలు నుంచి మినహాయించినా,హాస్పటల్ సౌకర్యం లేదని, ప్రైవేటు హాస్పిటల్ కి అనుసంధానం చేస్తే మెరుగైన వైద్యం లభిస్తుందని తెలిపారు. నాన్ మాస్టర్ రోల్ కార్మికులను చట్టబద్ధం గా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ మహాసభలకు ప్రారంభ ఉపన్యాసకులుగా సిపిఐ ఎంఎల్ లాస్ట్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య,మాస్ లైన్ రాష్ట్ర సెక్రటరీ చిన్న చంద్రన్న,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి పుల్లారావు, యేసొబు సత్యనారాయణ, ప్రతాప్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

-కూసుమంచిలో విషాదం

-గుండెపోటుతోయువకుడు దుర్మరణం

-విజయ్ తలైవా మరణంతో తీవ్ర విషాదంలో కుటుంబం

పాలేరు జనవరి 17 ప్రజా జ్యోతి



కూసుమంచి హైస్కూల్ గ్రౌండ్ లో క్రికెట్ ఆడుతున్న యువకుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కూసుమంచి గ్రామానికి చెందిన విజయ్ తలైవా (22)అనే యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. స్థానిక యువకులు గ్రౌండ్ లో క్రికెట్ ఆడుతుండగా ఆటలో పాల్గొన్న విజయ్ తలైవా రెండు ఓవర్లు బ్యాటింగ్ చేశాడు. వెంటనే బ్యాట్ కింద పడేసి కుప్పకూలిపోయాడు. తోటి క్రీడాకారులు హుటాహుటిగా కూసుమంచిలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరిశీలించిన వైద్యులు ఖమ్మం తీసుకువెళ్లాలని సూచించారు. అయితే విజయ్ తైలవాను ఖమ్మం తీసుకువెళ్లగా.. పరీక్షలు చేసిన డాక్టర్లు విజయ్ తలైవా గుండెపోటుతో అప్పటికే అతను చనిపోయినట్లు నిర్ధారించారు. విజయ్ మరణంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో ఉన్నారు.అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ అందరితో కలివిడిగా గడిపిన విజయ్ ఒక్కసారిగా కుప్పకూలి మరణించడంతో విజయ్ తలైవా ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా సడన్ గా చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడంతో గ్రామస్తులు, అతని స్నేహితులు ఈ ఘటనను జీర్ణించుకోలేకపోతున్నారు.

## దొరికిన మొబైల్ ను ఎస్సైకు అందించిన రాములు..

తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):



రోడ్డు పక్కన ఇస్త్రీ బండి నడుపు కుంటు జీవనం సాగిస్తున్న వడ్డానపు రాములుకి సుమారు ఒక లక్ష రూపాయలు విలువ గల ఐఫోన్ దొరికితే, అతను భాద్యతగా తల్లాడ ఎస్సై కొండలరావుకి శుక్రవారం తల్లాడ పోలీస్ స్టేషన్ లో అందించాడు. ఈ సందర్భంగా ఎస్సై ఆ వ్యక్తిని అభినందించి రివార్డు అందించారు. దొరికిన ఫోన్ ని సీఈఐఆర్, ఐఎంఈఐ నంబర్లు ద్వారా భాదితునికి అందిస్తామన్నారు. మండలంలో ఎవరిదైనా విలువైన వస్తువులు, సెల్ ఫోన్ పోయినా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. ఆయన వెంట దగ్గుల రఘుపతి రెడ్డి ఉన్నారు.

## విక్టర్ పాల్ సేవలు మరువలేనివి

-బిషప్ ఎండి సుదర్శనం..



తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):

కలకోట గ్రామంలో విక్టర్ పాల్ చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శనం పేర్కొన్నారు. శుక్రవారం బోనకల్ మండలంలోని కలకోట గ్రామంలో కత్తి విక్టర్ పాల్ మొదటి జ్ఞాపకార్ధ కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిషప్ సుదర్శనం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ సమాజానికి ఏదో ఒక సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. మనిషి మరణించిన ఆయన చేసిన మంచి నిరంతరం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

